
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం । 25 । నవంబర్ । 2023



సోమశిలలో 29.266 టీఎంసీలు

సోమశిల జలాశయంలో శుక్రవారం సాయంత్రానికి 29.266 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 173 క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.63,280
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,683
3శాతం జీఎస్టీతో	రూ.5,853
నవర (8గ్రా)	రూ.46,824

గరిష్టం/కనిష్టం
30.5 /24.7

వాతావరణం

గాలిలో తేమ శుక్రవారం 86 శాతంగా నమోదైంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం చిరుజల్లులు అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

28న స్థాయీ సంఘ సమావేశాలు

నెల్లూరు (పొగతోట): జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు ఈనెల 28న జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతాయని జెడ్పీ సీఈఓ బి.చిరంజీవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం వరకు జరుగుతాయన్నారు. సమావేశాలకు సభ్యులు, ఆయా శాఖల జిల్లా అధికారులు హాజరు కావాలని కోరారు.

జిల్లాలో 10 మి.మీ వర్షపాతం

నెల్లూరు(దర్గామిట్ట): అల్పపీడనం కారణంగా జిల్లాలోని పలు మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం సగటున 10 మి.మీ వర్షపాతం నమోదైంది. ఉలవపాడులో 29.8, దగదర్తి 29.6, ఆత్మకూరు 22.8, వలేటి వారిపాళెం 22.6, కొడవలూరు 19.8, సంగం 17.8, జలదంకి 16.4, కొండాపురం 15.8, అనంతసాగరం 15, ఇందుకూరుపేట 14.8, కందుకూరు 13.8, లింగసముద్రం 13.4, తోటపల్లి గూడూరు 13.2, కోవూరు 13, మర్రిపాడు 12.8, అల్లూరు 11.6, బుచ్చిరెడ్డిపాళెం 11.4, కలిగిరి 11.2, బోగోలు 10.2, కావలిలో 10 మి.మీ వర్షపాతం నమోదైంది.

మార్కెట్‌కు స్వల్పంగా నిమ్మకాయలు రాక

- జడివానతో బురదగా తోటలు



నిమ్మకాయలు

పొదలకూరు: వారం రోజులుగా తోటల నుంచి నిమ్మకాయలు మార్కెట్‌కు సక్రమంగా రావడం లేదు. వర్షాల వల్ల నిమ్మతోటలు బెట్ట నుంచి కోలుకున్నా జడివానల కారణంగా తోటలు బురదగా మారాయి. ఫలితంగా కాయలు కోసేందుకు రైతులకు వీలుకావడం లేదు. రైతులు తోటల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో మార్కెట్‌కు కాయలు స్వల్పంగా వస్తున్నట్టు వ్యాపారులు వెల్లడించారు. నేలలు ఆరేంత వరకు కాయలు మార్కెట్‌కు రావడం తక్కువగానే ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కిలో కాయలు రూ.25 నుంచి రూ.45 ధర పలుకుతున్నాయి.

యాంటీబయోటిక్స్ మితంగా వాడాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు

నెల్లూరు సిటీ: వైద్యుల సలహా మేరకే యాంటీబయోటిక్స్ మందులు వినియోగించాలని డీఎంహెచ్‌ఓ ఎం పెంచలయ్య పేర్కొన్నారు. నగరంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి బీఈడీ కళాశాల వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పెంచలయ్య పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంటీబయోటిక్స్ మందుల మితిమీరి వాడకం ప్రమాదకరమన్నారు. మందుల వినియోగం వైద్యుల సలహా మేరకే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఖాదర్‌వలి, రమేష్, కనకరత్నం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

28న భవిష్యనిధిపై సమావేశం

నెల్లూరు(సెంట్రల్): ఉద్యోగుల భవిష్యనిధిపై ఈ నెల 28న సమావేశం నెల్లూరులోని మినీబైపాస్‌లో ఉన్న రెయిన్‌బో స్కూలులో నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ అబితాబ్ శుక్ల, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వల్లూరి సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి 'నిధి ఆప్కే నికట్ 2.0' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

54 మంది టీచర్లకు షోకాజ్ నోటీసులు

నెల్లూరు (టౌన్): విధుల్లో నిర్లక్ష్యం వహించిన జిల్లాలోని మొత్తం 54 మంది ఉపాధ్యాయులకు శుక్రవారం డీఈఓ గంగాభవాని షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లావ్యాప్తంగా ఎంఈఓలు, డిప్యూటీ డీఈఓలు పలు పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంగా సదరు పాఠశాలల్లో ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేయకపోవడం, నోటు బుక్, వర్క్‌బుక్ రాయించడంలో అలసత్వం వహించిన విషయాన్ని గుర్తించారు. దీంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందిన 3 రోజుల్లో తమ సంజాయిషీలను రాతపూర్వకంగా జిల్లా విద్యాశాఖాధికారికి సమర్పించాలని ఆదేశించారు. సకాలంలో సంజాయిషీ సమర్పించని ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



హింసించడం కాదు.. ప్రేమను పంచుదాం

నేడు ప్రతి చోటా మహిళలకు భద్రత కరువవుతోంది. బయటి వ్యక్తులతోపాటు సొంత కుటుంబ సభ్యుల నుంచి కూడా వారికి రక్షణ ఉండడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక కుటుంబ సభ్యులు లేదా భాగస్వామి చేతిలో ప్రాణాలు కోల్పోతున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదిక వెల్లడించింది. మానవ హక్కుల ఉల్లంఘనల్లో ఇది అత్యంత దారుణమైనదని పేర్కొంది.



నేడు మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం

- మహిళలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం దిశతో పాటు అనేక చట్టాలు
- అయినా అతివలపై ఆగని దాడులు
- కుటుంబ పరువు పోతుందనే భయంతో ఫిర్యాదు చేసేందుకు వెనుకంజ
- మహిళల్లో చైతన్యమే సమస్యకు శాశ్వత పరిష్కారం
- అవగాహనకు ప్రత్యేక కార్యక్రమాలు

మహిళలకు రక్షణగా వివిధ సెక్షన్లు

- మహిళలను ఆత్మహత్యకు ప్రేరేపిస్తే సదరు వ్యక్తికి ఐపీసీ సెక్షన్ 306 కింద పదేళ్ళ జైలు శిక్ష విధిస్తారు.
- మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి దౌర్జన్యానికి పాల్పడితే సెక్షన్ 354 ప్రకారం ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది.
- అపహరించి బలవంతంగా వివాహం చేసుకుంటే సెక్షన్ 366 ప్రకారం పదేళ్ల జైలు శిక్ష.
- వేధింపులకు గురిచేస్తే సెక్షన్ 498–ఏ ప్రకారం మూడేళ్ల జైలు శిక్ష విధిస్తారు.
- భార్య బతికి ఉండగా మరో వివాహం చేసుకుంటే 494 సెక్షన్ కింద ఏడేళ్ల జైలు.
- వరకట్నం కోసం వేధించి చంపితే 304–బి కింద ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తారు.
- వీటితోపాటు మహిళలపై అత్యాచారం, దాడులు, గాయపరచడం, బెదిరించడం వంటి వాటికి కూడా వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి శిక్షలు విధిస్తారు.

సాక్షి, నెల్లూరు డెస్క్: ప్రతి సంవత్సరం నవంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం జరుపుకుంటున్నాం. మహిళలు, బాలికలపై హింసను నిరోధించడానికి, నిర్మూలించడానికి ప్రతి ఏటా ఈ రోజున అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం.

మహిళలపై అకృత్యాల నివారణకు సమాజాన్ని చైతన్యవంతం చేయడం దీని ప్రధాన లక్ష్యం. అయినా రోజురోజుకూ మహిళలు, బాలికలపై దాడులు, హింస పెరుగుతూనే ఉన్నాయి. కాలం ఎంత మారుతున్నా స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. మహిళలపై హింస ఆగడం లేదు. కఠినమైన చట్టాలు లేకపోవడం, పురుషుల్లో ఆధిపత్య ధోరణి కారణంగా మహిళలు ప్రతిచోటా దాడులకు గురవుతున్నారు. ప్రపంచంలోని ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు తమ జీవిత కాలంలో శారీరక లేదా లైంగిక హింసకు గురవుతున్నారని ఐరాస చెబుతోంది.

కరోనా సమయంలో..

అత్తింటి ఆరళ్లు, లైంగిక వేధింపులు, ప్రేమ విఫలమైందని అమ్మాయిలపై జరుగుతున్న దాడులు, చావులు, పరువు హత్యలు ఇలా ఒక్కటేమిటి స్త్రీ చుట్టూ లెక్కలేనంత హింస జరుగుతోంది. కరోనా సమయంలోనూ బాలికలు, మహిళలపై దాడులు, గృహహింస తారాస్థాయిలో జరిగింది. దీనికి లెక్కలు కూడా లేవు. ఆ సమయంలో చాలా మంది స్త్రీలు బయటకు వచ్చి వాళ్లకు జరిగిన అన్యాయం గురించి చెప్పే వీలు కూడా లేకపోయింది. ఆ తరువాత కూడా స్త్రీ తనకు జరిగిన అన్యాయం మీద ఎటువంటి రిపోర్ట్ ఇచ్చేందుకు ముందుకు రాలేదు. దీనికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా కుటుంబ పరువు, ప్రతిష్టలు, సమాజంలో చెడ్డపేరు వస్తుందనే భయం, పిల్లల భవిష్యత్ లాంటివి అడ్డు వచ్చాయి. వీటిని లెక్కచేయకుండా స్త్రీ ముందడుగు వేస్తేనే న్యాయం పొందగలిగేది.

పని ప్రదేశంలోనూ..

సమాజంలో పాతుకుపోయిన తీవ్ర లింగ వివక్షను దాటుకుని మహిళలు గత కొన్నేళ్లుగా చదువులు, ఉద్యోగాల బాటపడుతున్నారు. తమకంటూ ఒక గుర్తింపునూ తెచ్చుకుంటున్నారు. అయితే కార్యాలయాల్లోనూ ఆమెకు ఇక్కట్లు తప్పడం లేదు. పై అధికారులో, పక్కన కూర్చుని పని చేసేవారో.. ఎవరో ఒకరు లైంగిక, మానసిక వేధింపులకు గురిచేస్తూనే ఉన్నారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వాలు కొన్ని చట్టాలు చేసినా వాటి వల్ల కూడా ఆశించిన ఫలితాలు కానరావడం లేదు.

జిల్లాలో

మహిళలపై నేరాలు	2020	2021	2022
వరకట్న హత్యలు	3	1	0
వరకట్న మరణాలు	7	2	2
ఆత్మహత్యకు ప్రేరేపణ	16	19	15
వరకట్న వేధింపులు	377	515	553
హత్యలు	15	19	18
రేప్‌లు	60	69	57
కిడ్నాప్‌లు	16	27	23
వేధింపులు	233	292	301
పోక్సో కేసులు	43	41	39

చట్టాలపై అవగాహన కలిగించాలి



మహిళలపై హింస నిర్మూలనకు చేసిన చట్టాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలి. కేవలం ప్రతి ఏటా మహిళలపై హింస నిర్మూలన దినోత్సవాలు జరుపుకోవడంతో వారికి రక్షణ ఏర్పడదు. సంపూర్ణంగా చట్టాలపై అవగాహన కలిగితేనే మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి రక్షణ కోసం పోరాడగలరు.

– జ్యోతి జయలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు, ఆత్మకూరు

కార్యాచరణ లోపమే అసలు సమస్య



మహిళలపై హింస నిర్మూలనకు చట్టాలు ఉన్నా వాటి అమలు సరిగా లేదు. చట్టాలు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చేలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సి ఉంది. వాటిని అంకిత భావంతో అమలు చేసినప్పుడే మహిళలకు సంపూర్ణ రక్షణ కలుగుతుంది.

– టి.తిరుపతమ్మ, న్యాయవాది

ఆగని దురాగతాలు..

కోవూరు మండల పరిధిలోని వేగూరుపల్లిపాళెంలో గండవరపు లక్ష్మి ఐదేళ్ల క్రితం థామస్ అనే యువకుడిని ప్రేమ పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు కుమారులు. భర్త థామస్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. కొంత కాలానికి మద్యానికి బానిసయ్యాడు. తరువాత భార్యను వేధించడం ప్రారంభించాడు. భరించలేని లక్ష్మి ఇటీవల ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

గుడ్లూరు మండలం కొత్తపేటలో సింధూజ (26) తన భర్త సురేంద్ర, ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటి వద్దే ఉండేది. వైఎస్సార్ క్రాంతి పథంలో వీఓగా ఈమె పనిచేసేది. ఆమెకు అనారోగ్య సమస్యలూ ఉన్నాయి. అయితే ఇంటి వద్ద పనులు చేయడంలో సహకరించడం లేదంటూ కుటుంబ సభ్యులే నిందించడంతో ఆమె మనస్తాపం చెందింది. ఎలుకల మందు తిని ఆత్మహత్య చేసుకుంది.

పొదలకూరు మండలం అంకుపల్లిలో రోకలి బండతో కొట్టి తల్లిని కడతేర్చాడు తనయుడు. గ్రామానికి చెందిన మాముదూరు అంకమ్మ (75)కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. ఈమె చిన్న కుమారుడు ప్రసాద్ మద్యానికి బానిస కావడంతో భార్య, ఇద్దరు పిల్లలు అతనికి దూరంగా నెల్లూరులో జీవిస్తున్నారు. ప్రసాద్ తల్లి వద్దే ఉంటున్నాడు. నిత్యం మద్యం మత్తులో ఉండే ప్రసాద్ ఇటీవల రోకలిబండతో కొట్టి తల్లినే హత్య చేశాడు.

ఇవన్నీ గత పది రోజుల్లో జరిగినవి. ఇలాంటి ఘటనలు జిల్లాలో ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. ఇందులో బాధితులందరూ మహిళలే కావడం గమనించాల్సిన విషయం.

మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగా దిశ యాప్‌తో కొన్ని చట్టాలను సవరణ చేసింది. మహిళలను చైతన్యవంతులను చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టింది. దీంతో ఇపుడిపుడే మహిళలు ధైర్యంగా తమపై జరుగుతున్న వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తుండటంతో పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌ల సంఖ్య పెరుగుతోంది.

జీఐఎస్ సర్వే త్వరగా పూర్తిచేయండి



విద్యుత్ శాఖ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి

- రైతుల వివరాలు కచ్చితంగా ఉండాలి
- ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు జిల్లా సర్కిల్ కావలి డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు జీఐఎస్ (వ్యవసాయ విద్యుత్ సర్వీసులు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల జియో ట్యాగింగ్) చేసే ప్రక్రియలో వెనుకబడి ఉన్నారని, ఈ నెలాఖరులోగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్) కె.శివప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. ఆయన శుక్రవారం నెల్లూరు జిల్లాలో పర్యటించిన సందర్భంగా విద్యుత్ భవన్‌లో కావలి డివిజన్ విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్‌శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జీఐఎస్ వ్యవస్థను వెంటనే పూర్తి చేయాలని, వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం(డీబీటీ) ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. డీబీటీ ద్వారా వ్యవసాయ రైతులకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నగదును బదిలీ చేయటం జరుగుతుందని అందువల్ల రైతుల బ్యాంక్ అకౌంట్, ఆధార్‌కార్డు, విద్యుత్ సర్వీసుల వివరాలు కచ్చితంగా విద్యుత్ అధికారులు సేకరించాలని అన్నారు. అదేవిధంగా జిల్లా సర్కిల్‌లో విద్యుత్ మీటర్ రీడింగ్‌లను ఐఆర్‌డీఏ స్కానింగ్ ద్వారా మాత్రమే తీయాలని సూచించారు. కావలి డివిజన్‌లో విద్యుత్ బిల్లులు బకాయిలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని గడువులోపు డీలిస్టును పూర్తిచేసి రెవెన్యూ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. విద్యుత్ వినియోగదారుల బిల్లులకు సంబంధించిన నగదును విద్యుత్ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజధర్మజ్ఞాని, జిల్లా సర్కిల్ ఎస్ఈ వి.విజయన్, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ మురళి, డీఈటీ శేషాద్రి బాలచంద్ర, కావలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కృష్ణ మోహన్, రవిచంద్ర, శంకరయ్య, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సురేఖ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు మంచి భవిష్యత్తు చూపాలి

- లోక్ అదాలత్ న్యాయమూర్తి వాణి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న లోక్ అదాలత్ న్యాయమూర్తి కె.వాణి

నెల్లూరు(లీగల్): తల్లిదండ్రుల ఆదరణ కరువై, ఆర్థిక వనరులు కొరవడిన అనాథలైన బాలబాలికలను అక్కున చేర్చుకుని వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కన్వీనర్, లోక్ అదాలత్ న్యాయమూర్తి కె.వాణి పిలుపునిచ్చారు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సి.యామిని ఆదేశానుసారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా భవన్‌లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అనాథ బాలబాలికల హోమ్స్ నిర్వాహకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. లోక్ అదాలత్ న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న హోమ్స్ నిర్వాహకులు తమ పరిధిలో ఉన్న అనాథ బాలబాలికలను ప్రేమతో ఆదరించి వారిని ఉన్నత స్థానాల్లోకి తీసుకువెళ్లగలగేలా చేయాలన్నారు. చిల్డ్రన్స్ హోమ్‌లలో సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీసీపీఓ సురేష్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మాధవి, చిల్డ్రన్స్ హోమ్స్ నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



సుబ్బమ్మ మృతదేహం



ప్రమాదంలో మృతిచెందిన సునీత



కారులోనే డ్రైవర్ జీవన్ కుమార్ మృతదేహం

కావలి పట్టణ సమీపంలోని మద్దూరుపాడు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

(వివరాలు మెయిన్ ఎడిషన్‌లో)



తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో భవాని



తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో శేఖర్

90 రోజుల పనిదినాలు పూర్తి చేయండి

- ఏపీఓల సమావేశంలో డ్వామా పీడీ వెంకట్రావ్

నెల్లూరు (పొగతోట): గృహ నిర్మాణాలకు సంబంధించి ఉపాధి హామీ ద్వారా 90 రోజుల పనిదినాల కల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా పీడీ వెంకట్రావ్ ఏపీఓలను ఆదేశించారు. శుక్రవారం డ్వామా కార్యాలయంలో వివిధ మండలాల ఏపీఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 90 రోజుల పనిదినాలను పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో నిత్యం పరిశీలించి ఫొటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి రాష్ట్రంలో జిల్లాను అన్ని పారామీటర్స్‌లో మొదటి స్థానంలో నిలిపేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదని సంబంధిత ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డ్వామా అడిషనల్ పీడీ సుజాత, వివిధ మండలాల ఏపీఓలు పాల్గొన్నారు.

బిడ్డకు భరోసా... తల్లికి రక్షణ

- అంగన్‌వాడీ కేంద్రాలకు ఔషధ కిట్లు
- జిల్లాలో 2,934 కేంద్రాలకు పంపిణీ
- ఒక్కో కిట్టులో ఏడు రకాల మందులు
- 29 వేల మంది గర్భిణులు, బాలింతలకు చేకూరుతున్న మేలు
- పిల్లల ఆరోగ్యంపై ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల పర్యవేక్షణ



కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటున్న గర్భిణులు, బాలింతలు

జిల్లాలో మొత్తం ప్రాజెక్టులు - 14	మొత్తం కేంద్రాలు - 2,934
లబ్ధిపొందుతున్న చిన్నారులు- 1.39 లక్షలు	
గర్భిణులు - 15,697	బాలింతలు 13,660

ఉదయగిరి: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. జగన్మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలతో పాటు నాడు–నేడు పేరుతో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించింది. సమస్యలతో కునారిల్లుతున్న బడులను సుందరంగా ఆధునీకరించింది. ప్రైవేటు భవనాల్లో నడుస్తున్న కేంద్రాలకు అద్దెలు పెంచింది. కేంద్రాల నిర్వహణతో పాటు చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టింది.

జిల్లాలో 2,934 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 1.39 లక్షల మంది చిన్నారులు లబ్ధిపొందుతున్నారు. పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతలు మరో 29 వేల వరకు ఈ కేంద్రాల ద్వారా సేవలు పొందుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రాలు సమస్యలతో సతమతమయ్యేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వాటిలో సమూలంగా మార్పులు చేసింది. తల్లీబిడ్డలకు మంచి పోషకాహారంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. ఐదేళ్ల క్రితానికి నేటికి ఎంతో మార్పు కనిపిస్తోంది. చిన్నారులకు ఇంగ్లిషు మీడియం బోధనకు శ్రీకారం చుట్టింది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా మంచి పౌష్టికాహారం అందిస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా ప్రతి మొదటి, మూడో శుక్రవారాల్లో తప్పని సరిగా వైద్యులు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఆరోగ్య పరీక్షలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గర్భిణులకు, బాలింతలకు ఇంటి వద్దకే సరుకులు అందించే విధానం ప్రవేశపెట్టింది. నాణ్యమైన సరుకులు సరఫరా జరిగేలా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమల్లో కచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకుంది.

చిన్నారులకు ఆట వస్తువులు

కేంద్రాలకు వచ్చే ఆరేళ్ల లోపు చిన్నారులకు 19 రకాలతో కూడిన ఆట వస్తువులు ప్రభుత్వం అందించింది. వీటిలో పిల్లల ఎదుగుదలకు స్టడీ, ఇన్‌ఫాంటో మీటర్లు, సాల్టర్ స్కేల్, తూకం కొలిచే యంత్రాలను ప్రభుత్వం సమకూర్చింది.



అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న ఆశా కార్యకర్తలు

మెడికల్ కిట్లు పంపిణీ

జిల్లా వ్యాప్తంగా కేంద్రాలకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లలో పారా సిటమాల్, సిరప్, చుక్కల మందు, కాటన్, ఓరల్ తదితర 19 రకాల వస్తువులు ఉన్నాయి. ఆయా మందులపై అంగన్‌వాడీలకు, ఆశా కార్యకర్తలు అవగహన కల్పించారు.

పౌష్టికాహార కిట్లు ఎంతో ఉపయోగం



కేంద్రాలకు సకాలంలో ఆరోగ్య కిట్లు పంపాం. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పిల్లలకు జ్వరం, చిన్న చిన్న గాయాలు ఇతర అనారోగ్య సమస్యలు వస్తే ఈ కిట్లలో ఉండే మందులు ఉపయోగపడతాయి. చిన్నారుల్లో వచ్చే చర్మ వ్యాధుల నిర్మూలనకు పనికివచ్చే ఆయింట్‌మెంట్లు ఇందులో ఉన్నాయి.

– హేనా సృజన, పీడీ, జిల్లా ఐసీడీఎస్

నిమ్మధరలు పొదలకూరు (కిలో)



పెద్దవి: రూ. 45	సన్నవి: రూ. 25
	పండ్లు: రూ. 8

హ్యాండ్ బాల్ రాష్ట్ర జట్టుకు ఎంపిక

కందుకూరు రూరల్: హ్యాండ్ బాల్ రాష్ట్ర జట్టుకు స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె.నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ నెల 16 నుంచి కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలికల జట్టు ఫైనల్స్‌లో ద్వితీయస్థానం సాధించింది. జట్టులో ప్రతిభ కనబరిచిన పి.శాంతి, బాలుర విభాగంలో కె.వెంకటసాయిలను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారని, వీరు త్వరలో హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు.

జనవరి కల్లా టిడ్కో గృహాల పంపిణీ

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(బారకాసు): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల పరిధిలో టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి వచ్చే ఏడాది జనవరి చివరి కల్లా లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు చేపట్టాలని నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఎంపీ ఆదాల నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించి మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ వికాస్‌మర్మత్‌లతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మరో రూ.80 కోట్ల వ్యయంతో నెల్లూరు నగరాభివృద్ధికి ప్రయత్నిస్తున్నామన్నారు. మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమిషనర్ వికాస్‌మర్మత్ మాట్లాడుతూ ఎంపీ, మేయర్ సూచనల మేరకు టిడ్కో గృహ సముదాయాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి జనవరిలో లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నెల్లూరు నగర మేయర్‌గా రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అభినందించారు.

యువకుడి అనుమానాస్పద మృతి



వెంకటేశ్వర్లు మృతదేహం

పొదలకూరు: పట్టణానికి సమీపంలో లింగంపల్లితోపునకు చెందిన యువకుడు సోమశిల మార్గంలో కల్వర్టు వద్ద అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండడాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. దాచూరు వెంకటేశ్వర్లు(28) మద్యం దుకాణానికి సమీపంలో మెయిన్‌రోడ్డు కల్వర్టు కింద పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి విచారించగా లింగంపల్లితోపునకు చెందిన వెంకటేశ్వర్లుగా గుర్తించారు. వెంకటేశ్వర్లు ఓ హత్య కేసులో నిందితుడు(ఏ7) కావడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే కల్వర్టు దిమ్మెపై కూర్చుని వెంకటేశ్వర్లు మద్యం తాగి తూలి పడిపోయి ఉంటాడని కూడా భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల ముందు హడావుడి హాస్యాస్పదం

• నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): గత ఎన్నికల తర్వాత ఎక్కడా కనపడని మాజీ మంత్రి పొంగూరు నారాయణ ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో హడావుడి చేస్తూ కనిపించడం హాస్యాస్పదంగా ఉందని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని 52వ డివిజన్ రంగనాయకులపేట రైలుకట్ట వీధి, గొల్లవీధి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక డివిజన్‌లో దాదాపు అన్ని పనులు పూర్తి చేసుకున్నామని, ఓ రెండు అభివృద్ధి పనులు టెండర్లకు వెళ్లాయని, అవి కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. దశాబ్దాలుగా చేయని రోడ్లు, డ్రెయిన్ల పనులను కూడా తమ ప్రభుత్వంలో చేస్తున్నామన్నారు. వర్షాలు వస్తుండడంతో టీడీపీ నాయకులంతా అప్రమత్తంగా ఉండాలంటూ రెండు రోజుల క్రితం మాజీ మంత్రి నారాయణ మాట్లాడినట్లు సోషల్ మీడియాలో చూశానని, గత నాలుగున్నరేళ్లుగా కనిపించని ఆయన ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో మళ్లీ కనిస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికలు అయ్యాక మళ్లీ నారాయణ ఎక్కడుంటారో కూడా ఎవరికీ తెలియదన్నారు. ఎన్నికల సమయంలో నాయకులు, కార్యకర్తలను నమ్మని నారాయణ జీతాలు ఇచ్చి సొంత సిబ్బందిని ఎన్నికల కోసం ఏర్పాటు చేసుకునే పరిస్థితికి వచ్చారన్నారు. స్థానికంగా ప్రజలకు ఏవైనా సమస్యలుంటే నాయకులకు చెప్పుకుంటారు గానీ నారాయణ సిబ్బందికి ఎలా చెప్పుకుంటారో అర్థం కావడం లేదన్నారు. వలంటీర్లు ప్రభుత్వ సేవలు అందించేందుకు ఇంటింటికీ వెళుతుంటే ప్రజల డేటా సేకరిస్తున్నారని నిందలు వేసిన టీడీపీ నాయకులు, ప్రస్తుతం నారాయణ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు అడగడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ షేక్ అస్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలతో అప్రమత్తంగా ఉండాలి

• ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు(బుచ్చిరెడ్డిపాళెం): 2024 ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నాయకులు పగటి వేషగాళ్లుగా గ్రామాలపై పడ్డారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 13, 16 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుచ్చిరెడ్డిపాళెం 5వ సచివాలయం పరిధిలో రూ.27.44 కోట్ల సంక్షేమ పథకాల నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. కరోనా కష్టకాలంలో టీడీపీ, జనసేన పగటి వేషగాళ్లు ఎక్కడికి వెళ్లారో ప్రజలకు చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ నేతలు బయలుదేరారన్నారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా తనను గెలిపించుకోవడంతోపాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు.

రూ.కోటితో సీసీ రోడ్డు నిర్మాణం

బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వరకు రూ.కోటి నుడా నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అందుకు సంబంధించి మరో 10 రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జొన్నవాడ కామాక్షితాయి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, విజయభాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీతారామిరెడ్డి, మోర్ల మురళి, కౌన్సిలర్లు లక్ష్మీకాంతమ్మ, ప్రమీలమ్మ, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువకుడి ఆత్మహత్య!

మనుబోలు: ఓ గిరిజన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మనుబోలు మండలం పల్లెపాళెం రొయ్యలగుంతల వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల వివరాల మేరకు పల్లెపాళెంలోని నువ్వూరు సుబ్బారెడ్డి రొయ్యలగుంతల వద్ద గిరిజన యువకుడు అంకయ్య(23) ఐదేళ్లుగా కాపలాదారుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సుబ్బారెడ్డి రొయ్యలగుంతల వద్దకు వెళ్లి చూడగా అంకయ్య అపస్మారకస్థితిలో గుడిసెలో పడి ఉన్నాడు. నోట్లో నుంచి నురగ బయటకు రావడం, పక్కనే పొలాలకు వేసే గుళికలు ఉండడంతో ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై అజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు పౌల్ట్రీ సోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	: రూ.90
లేయర్ (లైవ్)	: రూ.105
బ్రాయిలర్ చికెన్	: రూ.168
స్కిన్‌లెస్ చికెన్	: రూ.188
లేయర్ చికెన్	: రూ.178

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
1వ అంతస్తు, డి.నం.3-4-1013/ఏ, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్,
టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: టి.వీరభద్రరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
ఇ-మెయిల్ ఐడి : sbi.18359@sbi.co.in, మొబైల్ నం.8688851234, ల్యాండ్ లైన్ నం. (కార్యాలయం) : 040-23147107

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

అనుబంధం-IV A (రూల్ 8(6)లోని నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, అవి మెసర్స్ సౌభాగ్యలక్ష్మి రా & బాయిల్ రైస్ మిల్, సర్వే నం. 226/2, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002 మరియు **1) శ్రీ వద్లమూడి గోపాల్ నాయుడు, 2) శ్రీ వద్లమూడి వెంకటేశ్వర రావు, 3) శ్రీమతి వద్లమూడి సురేఖ, 4) శ్రీమతి వద్లమూడి పూర్ణిమ,** క్ర.నం.1 నుండి 4 వారందరి నివాసం: డి.నం. 3-1241/1, నాగేంద్ర నగర్, శెట్టిగుంట రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, **5) శ్రీమతి మాదాల లావణ్య, 6) శ్రీమతి వద్లమూడి ప్రవీణ,** ఇరువురి నివాసం: డి.నం. 25-2-360, న్యూ మిలటరీ కాలనీ, చర్చ్ ఎదురుగా, పొదలకూరు రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, **7) శ్రీమతి బొల్లినేని సునీత,** డి.నం. 3-124/1, నాగేంద్ర నగర్, నాగులపట్టి, శెట్టిగుంట రోడ్ నెల్లూరు, పిన్ నం. 524002 **(గ్యారంటార్లు)** మరియు **8) మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్,** సర్వే నం. 228/2, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర., **9) మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్,** సర్వే నం. 228/2-1, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర. **(కార్పొరేట్ గ్యారంటార్లు)** వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన 22.11.2023 నాటికి రూ. 44,62,75,135/- (నలభై నాలుగు కోట్ల అరవై రెండు లక్షల డెబ్బై ఐదు వేల నూట ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ + ఆ తరువాత చేసుకున్న రికవరీలను తగ్గించి ఛార్జీలు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవాటితో రాబట్టుకొనుటకు **13.12.2023న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికపై విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) కు/గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ

అస్తి నం.1 : A. టైటిల్ డీడ్ నం.1497/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ ఈ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ స్థలంలో ఎ.2.68 సెంట్లు లేదా 12971.2 చ.గ.ల విస్తీర్ణం కలిగి ఉండి సర్వే నం.లు 223/2C, 223/2B 228/2-1, 228/2, 218/2 లోని నవలాకుల గార్డెన్స్. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్, **పశ్చిమం:** శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, **ఉత్తరం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ అస్తి.
B. టైటిల్ డీడ్ నం.1499/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ పేరున గల సర్వే నం. 228/2-1లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని నవలాకుల గార్డెన్స్, మైపాడు రోడ్, 410 అంకణములు మరియు 36 చ.అ.ల ఫ్యాక్టరీ భూమితోపాటు కమర్షియల్ షెడ్ యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్, **దక్షిణం:** కొంత విస్తీర్ణం శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ భూమి మరియు కొంత విస్తీర్ణం జి. కృష్ణయ్య నాయుడు మరియు ఇతరుల భూమి, **పశ్చిమం:** యనమల వెంకయ్య మరియు ఇతరులచే విక్రయించబడిన భూమి, **ఉత్తరం:** గుడి (టెంపుల్).

రిజర్వు ధర : రూ. 19,07,10,000/-; బయానా: రూ. 1,90,71,000/-; బిడ్ పెంపుదల: 1,00,000/-
అస్తి ఐడి నం. : SBIN77674704522
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.2: టైటిల్ డీడ్ నం.1498/2010 తేది: 31-03-2010, 2015/2010 తేది: 22-04-2010, M/s. శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, నవలాకుల గార్డెన్స్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, ఈ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ స్థలంలో సర్వే నం.లు 228/1, 228/2 లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని సర్వే నం. 228/2-1, 218/2, 223/2B లో 151 అంకణములు మరియు 13 చ.అ.లు లేదా 1209.444 చ.గ.ల లోని సైట్ అందులో 658 చ.అ.ల ఆర్‌సిసి బిల్డింగ్ మరియు 7106 చ.అ.ల ఎసిసి నిర్మాణం. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** మైపాడు రోడ్, **పశ్చిమం:** జి. కృష్ణయ్య నాయుడుకు చెందిన భూమి, **ఉత్తరం:** సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్.

రిజర్వు ధర : రూ. 2,77,95,000/-; బయానా: రూ. 27,79,500/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77718571195
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.3 : టైటిల్ డీడ్ నం.1500/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వద్లమూడి గోపాల్ నాయుడు, శ్రీ వద్లమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల తోటలు ఏరియా, సర్వే నం. 223/2D లో ఎ.0.51 సెంట్లు లేదా 2468.4 చ.గ.ల స్థలం సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్, **పశ్చిమం:** అవుల వెంకయ్య భూమి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** అవుల మీరయ్య భూమి.

రిజర్వు ధర : రూ. 2,75,40,000/-; బయానా: రూ. 27,54,000/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77729466360
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.4 : టైటిల్ డీడ్ నం.1501/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వద్లమూడి గోపాల్ నాయుడు, శ్రీ వద్లమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ వి.గోపాల్ నాయుడు మరియు శ్రీ వి. వెంకటేశ్వర రావు పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల గార్డెన్స్, సర్వే నం. 223/2, 228/2 అది సర్వే నం. 228/2-1గా సబ్ డివిజన్ చేయబడింది (మొత్తం ఎ.0.75 సెంట్లలో) 15 అంకణములు లేదా 100.335 చ.మీ.ల ఖాళీ భూమి, 648 చ.అ.ల ACC రూఫ్‌తో సహా. సరిహద్దులు: **తూర్పు:** అంబేద్కర్ నగర్ రోడ్, **దక్షిణం:** వరలక్ష్మి ఇల్లు, **పశ్చిమం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్ సైట్, **ఉత్తరం:** అంబేద్కర్ నగర్ రోడ్ కొంత విస్తీర్ణం మరియు కొంత విస్తీర్ణం వి. గోపాల్ నాయుడు మరియు ఇతరుల సైట్.

రిజర్వు ధర : రూ. 14,52,650/-; బయానా: రూ. 1,46,000/-; బిడ్ పెంపుదల: 10,000/-
అస్తి ఐడి నం. : SBIN77729501838
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.5 : టైటిల్ డీడ్ నం.3090/2015 తేది: 29-06-2015, శ్రీ వద్లమూడి గోపాల్ నాయుడు మరియు వద్లమూడి సురేఖ యొక్క భూమి.
గోపాల్ నాయుడు మరియు వద్లమూడి సురేఖ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల తోట గ్రామ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నం. 167-2లో ఎ.1.08 సెంట్లు, సర్వే నం. 229-2లో ఎ.1.02 సెంట్లు, సర్వే నం. 230-A1 లో ఎ.2.34 సెంట్లు భూమి, మొత్తం ఎ. 4.44 సెంట్ల భూమి అందులో ఎ.1.78 సెంట్లు అందులో దక్షిణం వైపు ఎ.0.89 సెంట్లు లేదా 0.360 హెక్టార్ల భూమి. సరిహద్దులు: **తూర్పు:** పిదూరు శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** M/s. సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి, **పశ్చిమం:** డొంక, **ఉత్తరం:** మిగిలిన భూమి. (గమనిక : అస్తిలో సుమారు ఎ.0.09 సెంట్ల విస్తీర్ణంలో టెంపుల్ నిర్మించినందున పైన తెలిపిన అస్తి విలువను ఎ. 0.80 సెంట్లుగా పరిగణించాము).

రిజర్వు ధర : రూ. 4,29,30,000/-; బయానా: రూ. 42,93,000/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77729546734
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.6 : టైటిల్ డీడ్ నం.: టైటిల్ డీడ్ నం.: 2285/2013 తేది: 22-05-2013, 2286/2013, తేది: 22-05-2013, డాక్యుమెంట్ ప్రకారం వి.పూర్ణిమ యొక్క భూమి.
షెడ్యూల్-A: శ్రీ వద్లమూడి పూర్ణిమ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండి, నెల్లూరు బిట్-II ఏరియా, ప్రస్తుత నెల్లూరు సిటీలో C.A.S. No.132, నవాబ్‌పేట్, నాగేంద్రనగర్, మున్సిపల్ వార్డ్ నం.3, డోర్ నం.1206 దగ్గర అవిభాజ్య 3.50 అంకణములు లేదా 28 చ.గ.ల సైట్ అందులో ఉత్తరం వైపు 48 అంకణములు లేదా 384 చ.గ.ల స్థలం.సరిహద్దులు: **తూర్పు:** కొంత విస్తీర్ణం బచ్చుల పద్మ ఇల్లు, కొంత విస్తీర్ణం వెంకయ్య ఇల్లు, కొంత విస్తీర్ణం బద్దిపూడి మాలకొండయ్య ఇల్లు, **దక్షిణం:** ఎస్.వెంకట కృష్ణయ్య స్థలం, **పశ్చిమం:** P.R. నగర్ హౌస్ కాంపౌండ్ వాల్, **ఉత్తరం:** రోడ్.
షెడ్యూల్-B: "S.L.V. హైట్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో 1070 చ.అ.ల (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం. G-2. సరిహద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** ఖాళీ.

రిజర్వు ధర : రూ. 32,30,000/-; బయానా: రూ. 3,23,000/-; బిడ్ పెంపుదల: 10,000/-
అస్తి ఐడి నం. : SBIN77729514167
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.7 : టైటిల్ డీడ్ నం.: 2287/2013 తేది: 22-05-2013, 2288/2013, తేది: 22-05-2013, డాక్యుమెంట్ ప్రకారం వద్లమూడి వెంకటేశ్వరరావు యొక్క భూమి.
షెడ్యూల్-A: శ్రీ వద్లమూడి వెంకటేశ్వరరావు పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండి, నెల్లూరు బిట్-II ఏరియా, ప్రస్తుత నెల్లూరు సిటీలో C.A.S. No. 132, నవాబ్‌పేట్, నాగేంద్రనగర్, మున్సిపల్ వార్డ్ నం.3, డోర్ నం.1206 దగ్గర అవిభాజ్య 3.50 అంకణములు లేదా 28 చ.గ.ల సైట్ అందులో ఉత్తరం వైపు 48 అంకణములు లేదా 384 చ.గ.ల స్థలం. సరిహద్దులు : **తూర్పు :** కొంత విస్తీర్ణం బచ్చుల పద్మ ఇల్లు, కొంత విస్తీర్ణం వెంకయ్య ఇల్లు, కొంత విస్తీర్ణం బద్దిపూడి మాలకొండయ్య ఇల్లు, **దక్షిణం:** ఎస్.వెంకట కృష్ణయ్య స్థలం, **పశ్చిమం:** P.R. నగర్ హౌస్ కాంపౌండ్ వాల్, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు.
షెడ్యూల్-B : "S.L.V. హైట్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో 1070 చ.అ.ల (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం. G-1. సరిహద్దులు: **తూర్పు:** కొంత విస్తీర్ణం కామన్ స్టెయిర్ కేస్, కొంత విస్తీర్ణం కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** ఖాళీ.

రిజర్వు ధర : రూ. 32,30,000/-; బయానా: రూ. 3,23,000/-; బిడ్ పెంపుదల: 10,000/-
అస్తి ఐడి నం. : SBIN77729514168
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.8 : టైటిల్ డీడ్ నం.: 313/1981 తేది: 31-01-1981, GPA డీడ్ నం.: 2303/2018 తేది: 07-03-2018 మరియు జిపిఏ డీడ్ నం. 10036/2016 తేది : 14.11.2014 డాక్యుమెంట్ ప్రకారం ఎం.లావణ్య, వి.పూర్ణిమ, వి. ప్రవీణ యొక్క భూమి.
ఎం.లావణ్య, వి.పూర్ణిమ, వి.ప్రవీణ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-I ఏరియా, ప్రస్తుత నెల్లూరు సిటీలో సర్వే నం. 2035, 2036, న్యూ మిలిటరీ కాలనీ, డోర్ నం. 25/2/292, ప్లాట్ నం.60, అసెస్‌మెంట్ నం. 1031038510 33 1/3 అంకణములు లేదా 266.666 చ.గ.ల విస్తీర్ణం గల భూమి. సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నం.68, **దక్షిణం:** ప్లాట్ నం.61, **పశ్చిమం:** లేఅవుట్ రోడ్, **ఉత్తరం:** ప్లాట్ నం.59.
గమనిక : అస్తి నం. 01 నుండి అస్తి నం. 08, 1. మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, 2. మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క సెక్యూర్ లయబిలిటీల నిమిత్తం తనఖా కూడా పెట్టబడినవి.

రిజర్వు ధర : రూ. 99,68,000/-; బయానా: రూ. 9,97,000/-; బిడ్ పెంపుదల: 25,000/-
అస్తి ఐడి నం. : SBIN77729546734
వేలం తేది : 13.12.2023 మరియు వేలం సమయం : ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేది : 12.12.2023న సా. 5.00 గం.ల వరకు
అస్తి తనిఖీ తేదీ మరియు సమయం:ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 12.12.2023 వరకు ఏ రోజునైనా ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు.
గమనిక: 1) గ్రామపంచాయతీ పన్నులు/ మున్సిపల్ పన్నులు/ అస్తి పన్నులు/ వాటర్ ట్యాక్సెస్/ విద్యుత్ బిల్లు/ ఏదైనా ఇతర చట్టబద్ధమైన బకాయిలను గెలుపొందిన బిడ్డరు భరించాలి. 2) ఇ-వేలం తేదీ లోగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన అస్తి యొక్క ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత / గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

బయానా చెల్లింపు : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ **(https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp)** వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవైనా స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి కం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ టి. వీరభద్రరావు, మొబైల్ నం. 8886851234, చీఫ్ మేనేజర్ శ్రీ ఎస్.ఆర్.పి. శ్రీనివాస్, మొబైల్ నం. 9949116911 లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ హరినాథ్ రెడ్డి, మొబైల్ నం. 9849189726ను సంప్రదించవచ్చును.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: **a) https://bank.sbi/ www.sbi.co.in, b) https://ibapi.in, https://www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp** లో కూడా ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయవలెను.

తేది: 23.11.2023,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్